# సింగిల్ పేజీ కథలు

## వ్యక్తిత్వం

"హైదరాబాద్ నుండి తిరుపతికి రైల్వే టికెట్స్ బుక్ చేసాను. వచ్చే ఆదివారమే ప్రయాణం. పాపకి, బాబుకి చెప్పు స్కూల్ నుండి రాగానే, మనం జగిత్యాల నుండి హైదరాబాద్ దాకా బస్సులో వెళ్ళాలి. శనివారం రాత్రే ప్యాక్ చేసుకుందాం అన్నీను. ఓకేనా డియర్! ఆర్నెల్లనుండి తిరుపతో తిరుపతని కలవరిస్తున్నావు. హ్యాపీనా?" అంటూ భార్య నర్మద బుగ్గమీద చిటికేసాడు శివరాం. ఆమె కళ్ళల్లో వెలుగురేఖలు విచ్చుకున్నాయి.

★ ★ ★

బస చేసిన కాటేజ్‌కి లాక్ చేసి శివరాం కుటుంబమంతా దైవదర్శనానికి బయల్దేరారు. పిల్లలిద్దరూ తండ్రిని పురాణ కథా సందేహాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే..సహజంగానే భక్తిపరాయణుడైన శివరాం వేంకటేశ్వరుని లీలా విశేషాల్ని ఓపికతో కమ్మనికథల్లా చెబుతూ పిల్లల హృదయాల్ని రంజింప చేస్తున్నాడు. నర్మదా తన్మయురాలవుతోంది.

భక్తిప్రపత్తులతో అడుగులు ముందుకు వేస్తున్న వాళ్ళ మార్గానికి ఎదురయ్యాడొక వ్యక్తి.

"అయ్యా ధర్మం చేయండి" అన్నాడు రెండు చేతులూ ముందుకు చాచి.

మాసిన గడ్డం, చెదిరిన జుట్టు మినహా మరీ బిచ్చగాడి అవతారంలా లేదతని వాలకం. నడి వయసు, వదనం పీక్కుపోయినట్టు అలసటగా ఉంది. మనిషి సన్నగా పీలగా ఉన్నాడు.

శివరాం ముఖాన్ని కందగడ్డలా చేసుకుంటూ "దుక్కలా ఉన్నావు. అడుక్కోవడానికి సిగ్గుగా లేదూ?" అన్నాడు కాస్త తీవ్రంగా, అడుక్కునే వాళ్ళమీద సదభిప్రాయం లేదతనికి.

హ్యాండ్ బ్యాగ్‌లోంచి కొంత చిల్లర తీసి వేయడానికి ఉపక్రమించిన నర్మద భర్త మాటలతో తన చర్యకి బ్రేక్ వేసింది.

"అయ్యా! అంత కోపం దేనికి? అయినా దొంగతనం చేస్తే సిగ్గుపడాలి, దోపిడీకి పాల్పడితే తలదించుకోవాలి.



కానీ నేను చేస్తున్నది భిక్షాటన. ఉన్నవాళ్ళనే అర్థిస్తున్నాను. ఇచ్చినంతనే తీసుకుంటున్నాను. మీకిష్టమైతే దానం చేయండి. లేకపోతే లేదు" వీలైనంత శాంతం ప్రదర్శించాడా వ్యక్తి.

"అడుక్కోవటం కాక నీతులొకటా? ఫో! ఫో!" కసురుకుంటూ ముందుకు నడిచాడు శివరాం.

ఆ వ్యక్తి మౌనంగా పక్కకి వైదొలిగాడు.

దేవాలయానికి వెళ్ళి కంకణాలు కట్టించుకున్నారు. ఇరవై ఎనిమిది గంటల అనంతరం దైవదర్శనానికి సమయం కేటాయించబడింది. వెనుదిరిగారు.

మరుసటి రోజు క్యూలో...

పిల్లలిద్దరికి చెరొక అయిదు వందలిచ్చి, "ఇవి హుండీలో వేయండి. నర్మా నువ్వు కూడా" అంటూ భార్య చేతికి డబ్బిచ్చాడు శివరాం.

"ఇందులో నుంచి ఓ పదో పరకో నిన్నటి బిచ్చగాడికి ఇచ్చుంటే కాస్త పుణ్యమైనా దక్కేది కదండీ!" గొణిగింది నర్మద అయిదొందలు తీసుకుంటూ.

"ఏం దేవుడికిస్తే పుణ్యం రాదా?" భార్య మాటలకి ముఖం చిట్లించాడు.

"అహ.. అది కాదు. ఏ ఆపద ఉందో పాపం అతనికి. అన్నీ అనుకూలించి ఉంటే పనీపాటా చేసుకుంటూ హాయిగా ఉండక...వ్యక్తిత్వం వదలుకొని ఇలా ఎందుకు అడుక్కుంటాడండీ! ధర్మకార్యమే దైవకార్యం అన్నారుకదా" అంది.

"దైవదర్శనానికి వెళ్తున్నప్పుడు నన్ను విసిగించకు. కాస్త మైండ్ ఫ్రెష్‌గా ఉండనీ" అని భార్య చర్చ ఆమోదయోగ్యం కాక తల పక్కకు తిప్పుకున్నాడు.

సమయం గడుస్తోంది.

తోపుడు, నెట్టుడు..అంత ప్రాయాసపడి ఇంతదూరం వస్తే...

ఎట్టకేలకు క్షణకాల దర్శనం! క్యూలోంచి బయటపడ్డారు.

"నెక్స్ ప్రోగ్రాం?" భార్యనడిగాడు శివరాం గుడి దాటాక.

"ఆకలి దంచేస్తోంది. ముందేదైనా తిందాం డాడీ!" బాబు ప్రపోజ్ చేసాడు.

"ఓకే మైచైల్డ్ డన్!" అంటూ భార్యా పిల్లల్ని దగ్గరున్న హోటల్ వైపునకు తీసుకు వెళ్ళాడు.

టీ, టిఫిన్స్ ముగించుకుని బిల్ పే చేయడానికి జేబులో చేయిపెట్టిన శివరాం అదిరిపడ్డాడు. పర్స్ లేదు! షర్ట్, ప్యాంట్ అంతటా వేతికాడు కంగారుగా.

"పర్స్ నీగ్గాని ఇచ్చానా?" భార్యనడిగాడు. అడ్డంగా తలూపిందామె. ముచ్చెమట్లు పోసాయతనికి. నర్మదలో టెన్షన్ మొదలయ్యింది. తన హ్యాండ్ బ్యాగ్ వెతికింది. కొంత చిల్లర డబ్బుంది. బిల్‌కి పోను అయిదు రూపాయలు మిగిలాయి.

అప్పటికి ఊపిరి పీల్చుకుంటూ హోటల్లోంచి బయటపడ్డారు.

డబ్బు విషయంలో అతి జాగ్రత్తగా ఉంటాడు శివరాం. ఇప్పుడిలా జర

గడం అతను తట్టుకోలేకపోతున్నాడు. తెచ్చుకున్న మొత్తం డబ్బే కాదు, అవసరానికి పనికొస్తుందనుకున్న ఎ.టి.ఎమ్. కార్డ్ కూడా పోయింది. ఎవ్వరూ ఏం మాట్లాడలేదు. కొంత డబ్బు కాటేజ్‌లో దాచినా బాగుండేదని ఇప్పుడనిపిస్తోంది.

చేసేదేం లేక కాటేజ్ వైపు కదులుతుంటే-

అంత జనం లోనూ ఊహించని విధంగా నిన్నటి వ్యక్తి మళ్ళీ తారసపడ్డాడు.

"ఇదిగో..ఈ అయిదు రూపాయలుంచు" ఏవనుకుందో ఏమో ఈసారి భర్త అనుమతి లేకుండానే నర్మద పిలిచి మరీ హాండ్‌బ్యాగ్‌లోంచి నోటు తీసి అతనికిచ్చింది.

అటు చూడనైనా చూళ్లేదు శివరాం.

"అందరూ చల్లగా ఉండాలమ్మా!" అతని దీవెనకి శివరాం పెదాలపై నిర్లిప్తత కదలాడింది. ఊరికి ఎవరికి ఫోన్ చేసినా తనకి డబ్బు ఎలా చేర్తుంది? అందాక ఇక్కడ పరిస్థితి? తెల్సిన వాళ్ళెవరూ ఇక్కడ కన్పించట్లేదు. మైండ్ హీటెక్కుతోంది శివరాంకి.

"నిన్న వెంకన్న-పద్మావతి దంపతుల్లా నవ్వుతూ కన్పించారు. నేడేమో బాధగా కన్పిస్తున్నారు. చొరవ అనుకోకపోతే..." వెనుదిరిగిన వాడల్లా చప్పున ఆగి అడిగాడు.

"మా డాడీ పర్స్ కొట్టేసారెవరో!" టక్కున అంది పాప.

"మా ఊరెళ్ళాలంటే ఎంత లేదన్నా పదిహేను వందలైనా కావాలి" బాబు పొడిగించాడు.

విషయం అర్థమైందతనికి. "సార్! మీరేమనుకోనంటే ఒక్కమాట..." వెళ్ళిపోతున్న శివరాంని ఆపాడా వ్యక్తి. మిగతా కుటుంబ సభ్యులూ ఆగిపోయారు.

"మీక్కావాల్సిన డబ్బు నేనిస్తాను. తీసుకోండి" అంటూ ప్యాంట్ లోపలి జేబులోంచి కొంత డబ్బు తీసి లెక్కపెట్టి పదిహేను వందలు చేత్తో పట్టుకున్నాడు.

"సార్! ఒకప్పుడు నేనూ బాగా బతికిన వాడినే! కానీ నేడందరూ వెలివేసినట్టుగా చూస్తున్నారిప్పుడు. అందుకే నా వాళ్ళనుకున్న వాళ్ళందరినీ వదిలి ఊరికి దూరంగా ఇదిగో ఈ పవిత్ర ప్రాంతంలో భిక్షాటన చేస్తున్నాను అయిదేండ్లనుండి. పెళ్ళి చేసుకోలేదు. ఇక్కడా ఏదో పని చేసుకో వచ్చు. కానీ ఎప్పుడైనా నాకు ఎయిడ్స్ ఉందని తెలిస్తే అప్పుడే పనిచేయించుకునే వాళ్ళు వెలివేస్తారు. అందుకని ఆ ప్రయత్నం మానుకుని ఈ పద్ధతి చేపట్టాను. నా తిండికి పోను అడుక్కుంటున్న దాంట్లో డబ్బు దాస్తున్నాను. నాకంటే దైన్య స్థితిలో ఉన్న వాళ్ళకోసం, ధర్మకార్యాలకోసం ఖర్చు చేస్తుంటాను. ఆపదలో ఉన్నారు మీరు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ధర్మకార్యమేనని తలుస్తున్నాను. ఈ డబ్బు స్వీకరించడానికి మీకు మనసొప్పకపోతే ఒక పన్చేయండి. మళ్ళీ ఎప్పుడైనా మీరిక్కడికి వస్తే నేను కనబడితే నా డబ్బు నాకు వడ్డీతో సహా ఇచ్చేయండి. నేనెప్పుడు నేలరాలతానో నాకే తెలీదు. ఒకవేళ మీకు నేను తటస్థ పడకపోతే నేనిచ్చిన ఆ డబ్బుకి మరికొంత కలిపి నా పేరు మీద బీదకో పేదకో సాయం చేయండి. లేదా నాలా అడుక్కునే వాడికి దానం చేయండి. నా పేరు శ్రీనివాసలు" అంటూ డబ్బు అందించాడు.

తను దానం చేయకపోయినా తనకి సాయం అందించడానికి సిద్ధపడ్డ శ్రీనివాసులు మహోన్నతంగా అన్పించాడు శివరాం కళ్ళకి. వ్యక్తి కాదు వ్యక్తిత్వం ముఖ్యం అనుకున్నాడు.

డబ్బందుకోవడానికి సిద్ధపడిన శివరాం చాచిన చేతులు అప్రయత్నంగా వణికాయి. అప్పుడు శ్రీనివాసులు వంక కాకతాళీయంగా చూసిన నర్మదకి అతడి వదనం దివ్యకాంతి ప్రభలతో వెలిగిపోతున్నట్లన్పించింది.

**-ఎనుగంటి వేణుగోపాల్**

(జగిత్యాల)


## శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము

శ్రీకాళహస్తి - 517 644, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 08578-222240-262240





**వజ్ర కిరీటం** - తయారీకి సుమారు రూ. 1కోటి రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. కావున భక్తులందరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందజేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా విన్నపము.



**గోసంరక్షణ పథకం**

భక్తులు రూ. 10,000/- కు తక్కువ కాకుండా విరాళం ఇచ్చిన మీ పేరుపై ఒక ఆవు నిర్వహణను చేపడతాము

### రాహు-కేతు సర్పదోష నివారణ పూజ :

రాహు-కేతు క్షేత్రముగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయములో అత్యంత మహిమాన్విత పూజ 'రాహు-కేతు సర్పదోష నివారణ పూజ' రాహుకేతు దోషమున్న వారు, గ్రహదోషములు, సర్పదోషములు కలవారు, వివాహము కానివారు, సంతానము లేనివారు, దీర్ఘకాలిక సమస్యలతో సతమతమైన వారు ఈ ఆలయములో రాహుకేతు సర్పదోష నివారణ పూజలు జరుపుకుంటే దోషనివారణ పొంది తప్పక సత్ఫలితాలు కలుగుతుందని భక్తుల నమ్మకము. ఈ దివ్యక్షేత్రములో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పూజలు జరుపుకొనుటకు దేశ విదేశాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు రాహుకేతు సర్పదోష నివారణ పూజ జరుపుకొని సత్ఫలితాలు పొంది మళ్లీమళ్లీ వచ్చి మొక్కులను తీర్చుకుంటున్నారు. ప్రతినిత్యం ఉ॥ 6.30గం॥ల నుండి రాత్రి 9.00గం॥ల వరకు జరిగే రాహుకేతు సర్పదోష నివారణ పూజలకు రూ॥ 250/- చెల్లించి జరిపించుకొనవచ్చును. (పూజాసామాగ్రులన్నియు దేవస్థానము వారు సమకూర్చెదరు) ప్రత్యేకముగా రూ.500/- రాహుకేతు పూజ కలదు.

### నిత్యకళ్యాణోత్సవము

దేవాలయములో ప్రతిరోజు శ్రీస్వామి వారికి అభిషేకారాధనలతో పాటు శ్రీ శివపార్వతులకు నిత్య కళ్యాణ సేవ, ఉభయదాతల పేరుతో జరుగును.

**ఉభయకట్నము** :రూ.500.00 శాశ్వతనిధిగా రూ.5,000/- చెల్లించిన సం॥ము నందు (మహా శివరాత్రి బ్రహ్మోత్సవములలో 12 రోజులు తప్ప) మిగతా దినములలో భక్తులు కోరిన రోజున నిత్య కళ్యాణోత్సవము జరిపించబడును. ఈ పూజలు జరుపుకొన్న భక్తులను శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రాలు, లామినేషన్ ఫోటో, ప్రత్యేక ఆశీర్వచనాలు నిర్వహించబడును.

### నిత్యాన్నదాన పథకము

'అన్నాశితాని భూతాని, అన్నం ప్రాణమితిశృతి
తస్మాదన్నం, అన్నంహి పరమోహిని'

అన్నదానం కంటే మించిన దానం మరొకటి లేదు. ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం అనే సత్సంప్రదాయం మనకు వేదకాలం నుంచి వస్తున్నదే. 'అన్నదాత సుఖీభవ' అన్నారు. మన పెద్దలు ఈ సత్కార్యం వల్ల అనంతకోటి పుణ్యం లభిస్తుంది. శ్రీ జ్ఞాన ప్రసూనాంబదేవి నిత్యాన్నదాన పథకం ద్వారా, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమును దర్శించుటకు వచ్చు భక్తులకు ఉచితంగా భోజనాన్ని అందించాలనే సత్సంకల్పంతో ఈ నిత్యాన్నదాన పథకాన్ని ప్రవేశపెట్టబడినది. ప్రస్తుతం ప్రతిరోజు రెండు వందల మందికి తక్కువ కాకుండా అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తులు సమర్పించిన భూరివిరాళాలపై వచ్చు వడ్డీతో వారి కోరిన తేదిన వారి పేర అన్నదానం నిర్వహించబడుతుంది. భక్తులు రూ.1116/-కు తక్కువ కాకుండా ఎంతైనా విరాళాలను అందించవచ్చును. అన్నదానానికి అందించిన విరాళాలపై వచ్చు వడ్డీతో సంవత్సర కాలములో ఒకరోజు ఆ దాత పేరిట ప్రతి సంవత్సరము అన్నదానం చేయబడును

రూ.50,000.00 విరాళంగా ఇచ్చిన వారిని మహారాజ పోషకులుగా, రూ.25,000.00 విరాళంగా ఇచ్చిన వారిని రాజపోషకులుగా, రూ.10,000.00 విరాళంగా ఇచ్చిన వారిని పోషకులుగా రూ.5,000.00 విరాళంగా ఇచ్చిన వారిని భక్త శిఖామణులుగా అంతకు తక్కువ ఇచ్చిన వారిని దాతలుగా దేవస్థానం వారిచే పేర్కొనబడుదురు. భక్తుల భూరి విరాళాలే ఈ పథకానికి పునాది, ప్రాణం కూడావిరాళాలనన్నిటిని కార్యనిర్వహణాధికారి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి పేరిట డి.డి.రూపంలో ఏ బ్యాంకు పైనైనా పంపవచ్చును.

| సేవ యొక్క పేరు | వెల రూ. | శాశ్వత సేవఫండు రూ. |
|---|---|---|
| 1. రుద్రాభిషేకము (శ్రీస్వామి అమ్మవార్లకు) | 500-00 | 5000-00 |
| 2. శ్రీ శనీశ్వరస్వామి అభిషేకము | 150-00 | 1500-00 |
| 3. శుక్రవారము శ్రీ అమ్మవారికి ఊంజలి సేవ | 58-00 | 600-00 |
| 4. నిత్య కళ్యాణము | 501-00 | 5500-00 |
| 5. సర్పదోష (రాహు-కేతు) పూజ (నాగపడిగలు, పూజ సామాగ్రితో సహా) | 250-00 | |
| 6. స్పెషల్ సర్పదోష పూజ (రాహు-కేతు) | 500-00 | |
| 7. స్పెషల్ ఆశ్వీరాద దర్శనము | 500-00 | |

*గమనిక* : భక్తులు చెల్లించిన శాశ్వత ఫండుపై వచ్చు వడ్డీతో సంవత్సరమునకొక పర్యాయము వారు కోరిన రోజు పూజలు జరుపబడును.

ఎన్. సోమశేఖర్ బికాం. బిఎల్
కార్యనిర్వహణాధికారి & అసిస్టెంట్ కమిషనర్